# ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ



# 50



## ముఖ్యమైన ప్రశ్నలు - Part - 1

PDF : www.shineindiatktutorial.com

## ఫిజిక్స్

1. గమనంలో ఉన్న రైలు నుండి ఒక వస్తువును కిందకు జార విడిచితే రైలులో ఉన్న వ్యక్తి దాని మార్గం ఎలా ఉందని భావిస్తాడు?
   1. పరావలయం 2. క్షితిజ సమాంతరం
   3. సరళరేఖా మార్గంలో కిందకు
   4. ఏదీకాదు
2. రెండు వస్తువులను కొంత ఎత్తునుండి ఒకటి భూమిపై మరొకటి అంతే ఎత్తు నుండి చంద్రునిపై జారవిడిస్తే ఏది త్వరగా ఉపరి తలాన్ని తాకుతుంది?
   1. భూమిపై వేసిన వస్తువు
   2. చంద్రునిపై వేసిన వస్తువు
   3. రెండూ ఒకేసారి చేరుతాయి
   4. చంద్రునిపై వస్తువు కింద పడదు
3. శూన్యంలో వేరు వేరు ద్రవ్యరాశులున్న మూడు వస్తువులను ఒకేసారి జారవిడిస్తే ఏది ముందుగా చేరుతుంది?
   1. తేలికగా ఉంది
   2. ఎక్కువ ద్రవ్యరాశి గలది
   3. అన్ని ఒకేసారి చేరుతాయి
   4. ఏదీ చేరదు
4. ఋజుమార్గంలో ఏకరీతిగా ముందుకు సాగుతున్న వస్తువుపై పనిచేయు బలం
   1. గరిష్ఠం 2. కనిష్ఠం
   3. శూన్యం 4. ఏదీకాదు
5. సమ త్వరణంతో పైకి పోతున్న లిఫ్టులో కూర్చొని ఉన్న వ్యక్తి దృశ్య భారం
   1. తగ్గుతుంది 2. పెరుగుతుంది
   3. శూన్యం 4. మార్పుండదు
6. ఏ బలం కారణంచేత వస్తువు మార్గం వృత్తాకారం అవుతుంది
   1. అపకేంద్రబలం 2. అభికేంద్రబలం
   3. కృత్రిమ బలం 4. రేఖీయబలం
7. గమనంలో సైకిలు చక్రం యొక్క చలనం
   1. భ్రమణ చలనం 2. స్థానాంతర చలనం
   3. వక్రమార్గ చలనం 4. 1 మరియు 2
8. ఒక బంతిని 20 మీ/సె వేగంతో పైకి విసిరితే అది భూమిని తాకినపుడు దాని వేగం
   1. 20 మీ/సె కంటే తక్కువ
   2. 20 మీ/సె కంటే ఎక్కువ
   3. 20 మీ/సె 4. శూన్యం
9. సమవడితో వృత్తాకార మార్గంలో పయని స్తున్న వస్తువు కలిగి ఉండునది
   1. స్థిర వేగం 2. త్వరణం లేకపోవడం
   3. లోపలి దిశగా కోణీయ త్వరణం
   4. ఏదీకాదు
10. కింది వానిలో సదిశ కానిది?
    1. బలం 2. ద్రవ్యరాశి
    3. త్వరణం 4. ద్రవ్యవేగం
11. ఒక కిటికీ అద్దాన్ని, పేల్చబడిన బుల్లెట్ రంధ్రం చేస్తుంది. కాని విసిరిన రాయి కిటికీని పగలకొట్టుతుంది కారణం
    1. గాజు ద్రవ్యరాశితో పోల్చితే బుల్లెట్ ద్రవ్యవేగం చాలా ఎక్కువ
    2. రాయి ఎక్కువ ద్రవ్యవేగాన్ని కలిగి ఉండి క్రమరహిత అభిఘాతాన్ని ఏర్పరుస్తుంది
    3. బుల్లెట్ కంటే రాయి ద్రవ్యరాశి ఎక్కువగా ఉండడం 4. ఏదీకాదు
12. గాజు పలకపై 2 కేజీల బరువు పెట్టినా పగిలి పోదు కాని 10 గ్రాముల రాయి పై నుండి దాని మీద పడితే పగిలిపోతుంది కారణం
    1. ద్రవ్యవేగం 2. జడత్వం
    3. బలం 4. ఏదీకాదు
13. రాకెట్ కింది ఏ నియమం ఆధారంగా పనిచేస్తుంది?
    1. శక్తి నిత్యత్వ నియమం
    2. ద్రవ్యవేగ నిత్యత్వ నియమం
    3. ద్రవ్య నిత్యత్వ నియమం
    4. గురుత్వాకర్షణ బలం
14. వేగంగా వస్తున్న క్రికెట్ బంతిని ఫీల్డర్ పట్టుకునే ముందు చేతులను బంతితో పాటు వెనుకకు లాగుతాడు. దీనివల్ల ఫీల్డర్‌కు గాయం కాదు. దీనిలో ఇమిడి ఉన్న ధర్మం
    1. ద్రవ్యవేగం 2. శక్తి నిత్యత్వ నియమం
    3. ప్రచోదనం 4. ద్రవ్యవేగ నిత్యత్వ నియమం
15. అత్యల్ప బలహీనమైన బలాలు
    1. కేంద్రక బలాలు
    2. విద్యుదయస్కాంత బలాలు
    3. అయస్కాంత బలాలు
    4. గురుత్వాకర్షణ బలాలు
16. మనిషి నడక న్యూటన్ ఏ గమన నియమాన్ని తెలియజేస్తుంది?
    1. మొదటి నియమం 2. రెండవ నియమం
    3. మూడవ నియమం 4. ఏదీకాదు
17. ఒక వస్తువు భారం చంద్రునిపై ఎంత ఉంటుంది?
    1. భూమిపై దాని భారంలో 1/2వ వంతు
    2. భూమిపై దాని భారంలో 1/4 వ వంతు
    3. భూమిపై దాని భారంలో 1/6వ వంతు
    4. భూమిపై దాని భారంలో 6 రెట్లు
18. ఒక వేళ భూమి వ్యాసార్ధం ఇపుడున్న వ్యాసార్ధానికి సగమైతే అపుడు ఒక రోజు
    1. 6 గంటలు 2. 12 గంటలు
    3. 24 గంటలు 4. 36 గంటలు
19. భూ కేంద్రకం వద్ద గురుత్వ త్వరణం
    1. శూన్యం 2. గరిష్ఠం 3. కనిష్ఠం 4. మారదు
20. పలయాన వేగం విలువ కృత్రిమ ఉప గ్రహానికి ఎంత ఉండాలి?
    1. 111.2 కి.మీ/సె 2. 11.2 కి.మీ/సె
    3. 1.116 కి.మీ/సె 4. 11.2 మీ/సె
21. దేనిని పొందడానికి వంపు మార్గాల వద్ద రోడ్డుకు గట్టు (బాంకింగ్) కట్టుతారు?
    1. అభికేంద్ర బలం 2. అపకేంద్ర బలం
    3. కోణీయ వేగం 4. అపకేంద్ర త్వరణం
22. నౌక నది నుండి సముద్రంలో వెలితే
    1. కొంచెం మునుగుతుంది
    2. కొంచెం పైకి తేలుతుంది
    3. మార్పు ఉండదు
    4. పూర్తిగా మునిగిపోతుంది
23. పాలను చిలికినపుడు వెన్న వేరగుటకు తోడ్పడు బలం
    1. ఘర్షణ బలం 2. అభికేంద్ర బలం
    3. గురుత్వాకర్షణ బలం 4. అపకేంద్ర బలం
24. ధృవాల వద్ద గురుత్వ త్వరణం (g) విలువ
    1. అత్యల్పం 2. సాధారణం
    3. అత్యధికం 4. శూన్యం
25. ఒక వస్తువు అధికంగా బరువు తూగేది
    1. గాలిలో 2. నీటిలో
    3. ఉదజనిలో 4. శూన్యంలో
26. సాపేక్ష సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త
    1. ఐన్‌స్టీన్ 2. న్యూటన్
    3. కవెండిష్ 4. గెలీలియో
27. ఒక వ్యక్తి కొంత ఎత్తు నుండి ఈత కొలనులోకి గింగరాలు తిరుగుతూ దుమికితే అతని ద్రవ్యరాశి కేంద్ర గమనం
    1. పరావలయం 2. క్షితిజ సమాంతరం
    3. నిట్టనిలువుగా సరళరేఖ మార్గం
    4. ఏదీకాదు
28. ఒక ఉయ్యాలలో కూర్చొని ఉన్న వ్యక్తి నిలబడినట్లయితే గరిమనాభి స్థానం
    1. కిందకు జరుగుతుంది
    2. పైకి జరుగుతుంది
    3. మార్పు ఉండదు 4. చెప్పలేము

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1.3 | 2.1 | 3.3 | 4.3 | 5.2 |
| 6.1 | 7.4 | 8.3 | 9.3 | 10.2 |
| 11.1 | 12.1 | 13.2 | 14.3 | 15.4 |
| 16.3 | 17.3 | 18.1 | 19.1 | 20.2 |
| 21.1 | 22.2 | 23.4 | 24.3 | 25.1 |
| 26.1 | 27.1 | 28.2 | | |

www.shineindiaktutorial.com

29. ఒక వేళ గురుత్వాకర్షణ బలం ఒక్కసారిగా అదృశ్యమయితే
1. మనం భూమిలోపలికి కూరుకుపోతాం
2. భూమి ముక్కలు ముక్కలయి వేరే గ్రహాలుగా మారుతాయి
3. విశ్వం మొత్తం నాశనమవుతుంది
4. ఏదీకాదు

30. గమనంలోని బస్సులో కూర్చొని ఉన్న వ్యక్తి కలిగి ఉన్న శక్తి
1. గతిజ శక్తి 2. స్థితిజ శక్తి
3. పై రెండూ 4. ఏదీకాదు

31. S.I. పద్ధతిలో పనికి ప్రమాణం
1. న్యూ/మీ$^2$ 2. న్యూటన్ - సెకను
3. న్యూటన్/మీటర్ 4. న్యూటన్ - మీటర్

32. నొక్కబడిన స్ప్రింగులో ఉండే శక్తి
1. స్థితిశక్తి 2. గతిశక్తి
3. పీడన శక్తి 4. ఒత్తిడి శక్తి

33. అత్యధిక విశిష్టోష్ణం గలది
1. నీరు 2. చెక్క
3. రాగి 4. బంగారం

34. పని అనునది
1. సదిశ 2. అదిశ
3. ప్రాథమిక ప్రమాణం 4. ఏదీకాదు

35. 20 N బల ప్రభావంతో ఒక వస్తువు 3 మీ.ల దూరం క్షితిజ సమాంతరంగా కదిలితే జరిగిన పని?
1. 60 J 2. 20 J 3. 15 J 4. శూన్యం

36. ఒక వాహనపు వేగాన్ని రెట్టింపు చేస్తే దాని గతిజశక్తి విలువ
1. నాలుగు రెట్లు పెరుగుతుంది
2. ఆరు రెట్లు పెరుగుతుంది
3. 8 రెట్లు పెరుగుతుంది
4. 16 రెట్లు పెరుగుతుంది

37. తేలికయిన మరియు భార వస్తువులు ఒకే గతి శక్తిని కలిగి ఉంటే
1. భార వస్తువు అధిక ద్రవ్యవేగాన్ని కలిగి ఉంటుంది
2. తేలిక వస్తువు అధిక ద్రవ్యవేగాన్ని కలిగి ఉంటుంది
3. రెండు సమాన ద్రవ్యవేగాలని కలిగి ఉంటాయి
4. ఏదీకాదు

38. గడియారంలో చుట్టబడిన స్ప్రింగు ఏ శక్తిని కలిగి ఉంటుంది?
1. గతిశక్తి 2. స్థితిశక్తి
3. యాంత్రిక శక్తి 4. భ్రమణ శక్తి

39. రిజర్వాయర్‌లో నిలువ చేయబడిన నీటికి గల శక్తి
1. గతిశక్తి 2. యాంత్రికశక్తి
3. స్థితిశక్తి 4. ప్రవాహశక్తి

40. హైజంప్ చేసే వ్యక్తి భూమిపై 2 మీ. ఎత్తు వరకు ఎగర గలిగితే అదే వ్యక్తి చంద్రునిపై ఎంత ఎత్తుకు ఎగురుతాడు?
1. 2 మీ. 2. 6 మీ. 3. 12 మీ. 4. 18 మీ.

41. మానవ కండరాలు వేటి సహాయంతో అవి ఒంటరిగా చేసే పనికంటే ఎక్కువ పనిని చేస్తాయి
1. కంప్యూటర్స్ 2. సరళ యంత్రాలు
3. ఇతర వ్యక్తులు 4. ఔషధాలు

42. తెరచాప గల పడవ దాని గమనంలో కింది దేనిని ఉపయోగించుకుంటుంది?
1. గాలి యొక్క గతిశక్తిని
2. గాలి యొక్క స్థితిశక్తిని
3. నీటి యొక్క ఊర్ధ్వ పీడనాన్ని
4. నీటి ప్రవాహ పీడనాన్ని

43. ఆవిరి ఇంజన్ ఆవిరి శక్తిని ఉపయోగించుకొని చేయునది?
1. ఆవిరి శక్తిని ఉష్ణశక్తిగా మార్చుతుంది
2. ఆవిరి శక్తిని విద్యుత్ శక్తిగా మార్చుతుంది
3. ఆవిరి శక్తిని యాంత్రిక పనిగా మార్చుతుంది
4. ఏదీకాదు

44. థర్మల్ పవర్ స్టేషన్‌లో జరుగు పని
1. రసాయన శక్తి మొదట యాంత్రికశక్తిగా మార్చబడి తరువాత విద్యుత్‌శక్తిగా మారుతుంది
2. రసాయనశక్తి మొదటి ఉష్ణశక్తిగా మారి అది తరువాత విద్యుత్ శక్తిగా మారుతుంది
3. రసాయన శక్తి నేరుగా విద్యుత్ శక్తిగా మారుతుంది
4. ఏదీకాదు

45. ఒక శక్తి ఇంకొక శక్తిగా రూపాంతరం చెందినపుడు ఫలిత శక్తి
1. కనిష్టం 2. గరిష్టం
3. శూన్యం 4. స్థిరంగా ఉంటుంది

46. ఎత్తుకు పోయిన కొలది
1. వాతావరణ పీడనం తగ్గుతుంది
2. వాతావరణ పీడనం పెరుగుతుంది
3. మార్పులేదు 4. ఏదీకాదు

47. ఐరన్‌తో చేసిన పెద్ద ఓడ సముద్రపు నీటిలో తేలడానికి గల కారణం
1. ఓడ భారం కలుగజేసే బలం కంటే నీటి ఊర్ధ్వ బలం తక్కువ
2. ఓడ భారం కలుగజేసే బలం కంటే నీరు కలుగ చేసే ఊర్ధ్వ బలం ఎక్కువ
3. ఓడ భారం కలుగజేసే బలం నీరు కలుగచేసే బలం రెండూ సమానం
4. ఏదీకాదు

48. భౌతిక శాస్త్ర నియమాల ప్రకారం స్ప్రింగు తయారీకి ఏ లోహం ఉపయోగకరం?
1. ఇత్తడి 2. రాగి
3. ఉక్కు 4. ఐరన్

49. వాతావరణ పీడనం ఒక్కసారిగా పడిపోతే (తగ్గిపోతే) అది దేనిని సూచిస్తుంది?
1. రాబోయే వర్షాన్ని
2. రాబోయే తుపానును
3. ప్రశాంత వాతావరణాన్ని
4. చల్లటి గాలులను

50. ఒక కొలనులో పడవలో కూర్చొన్న వ్యక్తి కొంత నీటిని ఒక పాత్ర ద్వారా తీసి పడవలో పెట్టినట్లయితే ఆ కొలను నీటి మట్టం
1. పెరుగుతుంది 2. తగ్గుతుంది
3. మార్పుండదు 4. ఏదీకాదు

51. ఒక చెక్క ముక్క ఉన్న మంచుగడ్డ నీటిలో తేలుతుంది. మంచు కరిగినట్లయితే నీటి మట్టం
1. పెరుగుతుంది 2. తగ్గుతుంది
3. మార్పుండదు 4. చెప్పలేము

52. హైడ్రాలిక్ లిఫ్ట్ కింది ఏ సూత్రంపై పని చేస్తుంది?
1. బాయిల్ నియమం 2. బెర్నౌలీ నియమం
3. పాస్కల్ నియమం 4. ఏదీకాదు

53. నిలువుగా ఉన్న గుట్టను ఎక్కుతున్న వ్యక్తి ముందుకు వంగి ఎక్కుతాడు కారణం
1. జడత్వం పొందుటకు
2. ఘర్షణ బలం పొందుటకు
3. స్థిరత్వం పొందుటకు
4. జారకుండా ఉండడానికి

54. ఘర్షణను కింది దేని వల్ల తగ్గించవచ్చు
1. కందెనలు పూయడం
2. బాల్‌బేరింగ్‌లు ఉపయోగించడం
3. రోలర్ బేరింగ్‌లను ఉపయోగించడం
4. పైవన్నీ

55. వాహనాల టైర్ల పైభాగాన్ని కాలువల వంటి ముడుతలుగా, గరుకుగా చేయుటకు కారణం
1. ఘర్షణను పెంచడానికి
2. ఘర్షణ తగ్గించడానికి
3. ఘర్షణ ప్రభావాన్ని నివారించడానికి
4. ఏదీకాదు

56. ప్రవాహాల ఘర్షణ వల్ల కలుగునది
1. సాంద్రత 2. తలతన్యత
3. స్నిగ్ధత 4. ఏదీకాదు

57. థర్మాస్ ఫ్లాస్కులో మధ్య శూన్య ప్రదేశం గల రెండు గాజు గోడలుంటాయి. శూన్య ప్రదేశం ఏ ఉష్ణ నష్టాన్ని నివారించడానికి ఉంటుంది?
1. వికిరణం 2. వహనం, సంవహనం
2. వహనం మాత్రమే 4. సంవహనం మాత్రమే

58. మబ్బులు (మేఘాలతో) కూడిన రాత్రులు వెచ్చగా ఉండడానికి కారణం?
1. మేఘాలు, భూమిపై ఉన్న వేడిని పైకి పోనివ్వకుండా నిరోధించడం
2. తక్కువ వాతావరణ పీడనం
3. ఎక్కువ వాతావరణ పీడనం
4. గాలిలో తేమ తక్కువగా ఉండడం

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 29.3 | 30.3 | 31.4 | 32.1 | 33.1 |
| 34.2 | 35.1 | 36.1 | 37.1 | 38.2 |
| 39.3 | 40.3 | 41.2 | 42.1 | 43.3 |
| 44.2 | 45.4 | 46.1 | 47.2 | 48.3 |
| 49.2 | 50.1 | 51.3 | 52.3 | 53.3 |
| 54.4 | 55.1 | 56.3 | 57.2 | 58.1 |

www.shineindiatutorial.com


HIT THE BELL ICON
FOR NOTIFICATIONS!
SUBSCRIBE
Use my code
SHINE10
Get 10% Discount!